
# డయాబెటీస్‌లో కంటిచూపు కోల్పోవుట


డయాబెటిక్ మాక్యులర్ ఎడెమా (డిఎంఇ)
లక్షణాలు, నిరోధించుట మరియు చికిత్స



డయాబెటీస్
గల ప్రతి
3లో 1కి వాళ్ళ జీవిత
కాలంలో రెటినోపతి
కలుగుతుంది

మనిషి కంటిని మన శరీరంలోని అత్యంత సంక్లిష్టమైన అవయవంగా పిలుస్తారు. కార్నియా గుండా ప్రవేశించే లైట్, కనుపాపగా పిలవబడే, ఐరిస్‌లోని ఓపెనింగ్ గుండా వెళుతుంది, అనంతరం లెన్స్‌కి చేరుకుంటుంది, ఇది కంటి వెనుక ఉండే అంతర్గత లైనింగ్ అయిన రెటీనాపై కాంతిని ఫోకస్ చేస్తుంది.




## రెటీనా

కాంతికి సున్నితమైన కణాలు, లేదా రాడ్‌లు మరియు కోన్‌లుగా పిలవబడే ఫోటోరిసెప్టర్స్‌తో రెటీనా లైనులో ఉంటుంది. మాక్యులా అనేది రెటీనా మధ్య భాగం, కేంద్ర దృష్టి తీక్షణంగా ఉండటానికి కారణం ఇదే. ఫోవియా అనేది అన్నిటికంటే తీక్షణమైన కంటిచూపు ఇచ్చే మాక్యులాలోని చిన్న డిప్రెషన్. రెటీనాకు కాంతి చేరినప్పుడు, మెదడుకు ఆప్టిక్ నరం వెంబడి ప్రేరేపకాలను ఫోటోరిసెప్టర్‌లు పంపుతాయి, వాటిని ఇది కంటిచూపులోకి మార్చుతుంది.

## డయాబెటీస్ అంటే ఏమిటి ?

డయాబెటీస్ మెల్లిటస్ అనేది చక్కెరను ఉపయోగించగల మరియు నిల్వచేయగల శరీరం యొక్క సామర్థ్యంతో జోక్యంచేసుకునే వ్యాధి. ఇది అనేక ఆరోగ్య సమస్యలు కలిగిస్తుంది. రక్తంలో చక్కెర చాలా ఎక్కువగా ఉండటం కళ్ళతో సహా, శరీరం అంతటా నష్టం కలిగిస్తుంది. కొంత కాలానికి, రెటీనా యొక్క రక్త ప్రసరణ వ్యవస్థను డయాబెటీస్ ప్రభావితం చేస్తుంది.


## కంటిని డయాబెటీస్ ఎలా ప్రభావితం చేస్తుంది ?

శరీరంలోని రక్త నాళాలను డయాబెటీస్ బలహీనపరుస్తుంది. రెటీనాలోని చిన్న రక్త నాళాలు ప్రత్యేకంగా బలహీనపడతాయి. రెటీనా రక్త నాళాలు దెబ్బతినడంతో పాటు, రెటీనాలో చోటుచేసుకునే కొన్ని నిర్మాణాత్మక మార్పులు ఉండటాన్ని, డయాబెటిక్ న్యూరోపతి అని అంటారు. దీనివల్ల కంటిచూపు కోల్పోవడం జరుగుతుంది.

## డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి ?

డయాబెటిక్ రెటినోపతి అనేది డయాబెటీస్‌లో కలిగే అత్యంత సామాన్యమైన కంటి సంక్లిష్ట సమస్య. ఇది రెటీనాకు పురోగామిక డేమేజ్ కలిగిస్తుంది, దీనివల్ల కంటిచూపుకు ముప్పు కలిగించే తీవ్ర సంక్లిష్ట సమస్య కలిగిస్తుంది. డయాబెటిక్ కంటి వ్యాధిని ముందుగానే కనిపెట్టడం మరియు సకాలంలో చికిత్స చేయడం కంటిచూపు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చాలా ముదిరినప్పుడు మాత్రమే డయాబెటిక్ రెటినోపతి కంటిచూపు లక్షణాలు కలిగిస్తుంది. డయాబెటిక్ రెటినోపతి యొక్క ప్రారంభ చిహ్నాలను కంటిడాక్టరు మాత్రమే కనిపెట్టగలరు. డయాబెటిక్ రెటినోపతిలో కంటిచూపు కోల్పోవడానికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి.

- ప్రొలిఫరేటివ్ డయాబెటిక్ రెటినోపతి
- డయాబెటిక్ మాకులర్ ఎడెమా





## ప్రొలిఫరేటివ్ డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి?

ఈ స్థితిలో రెటీనా ఉపరితలం నుంచి చాలా చిన్న రక్త నాళాలు ఎదుగుతాయి. ఈ పెరిగే రక్త నాళాలు చాలా సున్నితమైనవి మరియు విట్రియస్‌లోకి సులభంగా రక్తస్రావం కలుగుతుంది, దీనివల్ల అకస్మాత్తుగా తీవ్రంగా కంటిచూపు కోల్పోవడం జరుగుతుంది.

## డయాబెటిక్ మాకులర్ ఎడెమా (డిఎంఇ) అంటే ఏమిటి?


దెబ్బతిన్న రక్త నాళాలు లీక్ అయినప్పుడు మరియు మాకులా పైన లేదా కింద ఫ్లూయిడ్ జమఅయినప్పుడు, వాపు మరియు కంటిచూపు బలహీనపడటం జరుగుతుంది, దీనివల్ల ఒకమోస్తరుగా కంటిచూపు కోల్పోవడం జరుగుతుంది. డయాబెటీస్ గల ప్రజల్లో కంటిచూపు కోల్పోవడానికి మాకులర్ ఎడెమా అత్యంత సామాన్యమైన కారణంగా ఉంది.






## డిఎంఇ యొక్క మామూలు లక్షణాలు ఏమిటి?

డయాబెటిక్ మాకులర్ ఎడెమా ఎల్లప్పుడూ లక్షణాలు కలిగించదు, కానీ ఈ కింద వివరించిన వ్యత్యాసాలను మీరు మీ మామూలు కంటిచూపులో గమనించవచ్చు.




## డిఎంఇ యొక్క ప్రమాదం ఎవరికి ఉంటుంది?




డయాబెటిక్ రెటినోపతి డిగ్రీ



తీవ్ర హైపర్‌టెన్షన్




డయాబెటీస్ రకాలు/పొడవు



ఊబకాయం



రక్తంలో అధిక స్థాయిలో కొవ్వు

## డయాబెటీస్ గల వారందరికీ డిఎంఇ కలుగుతుందా?

డయాబెటీస్ గల ఏ వ్యక్తికైనా బహుశా డయాబెటిక్ మాకులర్ ఎడెమా కలగవచు అనేక సంవత్సరాలుగా మీకు డయాబెటీస్ ఉంటే, మీ రెటీనాకు ఈ స్థితి కలగవచ్చు. అయితే డయాబెటీస్ గల ప్రజల్లో దాదాపుగా సగం మందికి వాళ్ళ జీవిత కాలంలో ఏదో ఒక సమయంలో డయాబెటిక్ మాకులర్ ఎడెమా ఏదో ఒక స్థాయిలో కలుగుతుంది.


# డిఎంఇని ఎలా నిర్వహించాలి?

## రోగనిర్ధారణ


**ఆఫ్తాల్మోస్కోపి:** ఆఫ్తాల్మోస్కోపి రెటీనా నిర్మాణాన్ని పెద్దది చేసి వివరంగా చూపిస్తుంది.

**ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫి (ఒసిటి):** అత్యధిక రిజల్యూషన్ బొమ్మలతో రెటీనా బొమ్మను స్పష్టంగా చూపించే డయాగ్నోస్టిక్ టెక్నిక్ ఇది.


**ఫండస్ ఫ్లురెసిన్ యాంజియోగ్రఫి (ఎఫ్ఎఫ్ఎ):** ఇది రెటీనా రక్త నాళాల యొక్క స్థితి గురించి మరింత సమాచారం ఇచ్చేందుకు చేయబడే మామూలు ప్రక్రియ. డైని మీ బాహువులోకి ఎక్కించడం జరుగుతుంది, బ్లాకేజిల కొరకు ఫోటోగ్రాఫ్‌లు తీయబడే మీ రెటీనా సిరలకు ప్రయాణిస్తుంది.



ఆఫ్తాల్మోస్కోపి



ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫి



ఫండస్ ఫ్లురెసెన్ యాంజియోగ్రఫి


## చికిత్స

### యాంటీ-విఇజిఎఫ్ ఇంజెక్షన్ థెరపి




మాకులర్ ఎడెమాకు ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్ ప్రస్తుత ప్రామాణిక సంరక్షణ. యాంటీ-విఇజిఎఫ్ ఇంజెక్షన్ చికిత్స విఇజిఎఫ్ చర్యను నిరోధిస్తుంది మరియు మాకులర్ ఎడెమా పురోగతిని నెమ్మదింపజేస్తుంది మరియు ఇకపై కంటిచూపు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### లేజర్ ఫోటోకోఆగులేషన్




ఇది డిఎంఇకి కూడా చికిత్స. సకాలంలో వినియోగించివుంటే, లేజర్ ఫోటోకోఆగులేషన్ ప్రస్తుత కంటిచూపు తీక్షణతను ఉత్తమంగా నిర్వహిస్తుంది మరియు కంటిచూపు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది, కానీ అరుదుగా కంటిచూపును మెరుగుపరుస్తుంది.

### ఇంట్రా విట్రియల్ స్టీరాయిడ్స్



డిఎంఇకి చికిత్సలో వైద్య థెరపి కొరకు ఐవి స్టీరాయిడ్‌లను ఉపయోగిస్తారు. డెక్సామెథాసోన్, ఫ్లువోసినోలోన్ ఎసెటేట్ మరియు ట్రై అమ్సినోలోన్ ఎసెటోనైడ్ లాంటి కార్టికోస్టీరాయిడ్‌లను తరచుగా డిఎంఇ చికిత్స కోసం ఇంట్రావిట్రియల్ ఇంప్లాంట్‌లు లేదా ఇంట్రావిట్రియల్ ఇంజెక్షన్‌లుగా ఉపయోగిస్తారు. శోథను కార్టికోస్టీరాయిడ్స్ అణచివేస్తాయి మరియు రక్త నాళాల నుంచి ఫ్లూయిడ్ లీకేజిని తగ్గిస్తాయి.

### విట్రెక్టమి




కంటి లోపలి నుంచి విట్రియస్ జెల్‌ని తొలగించడానికి విట్రెక్టమి అనేది ఆపరేషన్. ఫ్లూయిడ్‌ని తన స్థానంలో ఉంచి చేయలేని ప్రక్రియలను చేయడానికి ఇది అవసరం. ఈ ప్రక్రియలో, విట్రియస్ జెల్ స్థానంలో సిలికాన్ ఆయిల్, సెలైన్ సొల్యూషన్, గాలి లేదా వాయువు ఉంచవచ్చు, కొంత కాలంలో వీటన్నిటి స్థానంలో కళ్ళ యొక్క సొంత ఫ్లూయిడ్‌ని ఉంచవచ్చు.

### సమ్మేళన వైఖరి


లేజర్ చికిత్సతో యాంటీ-విఇజిఎఫ్ కాంపౌండ్‌ల సమ్మేళనాలు చూపు-సంబంధ పనితనం మరియు జీవన నాణ్యత అత్యధికంగా పెరిగే అవకాశం కల్పించచవచ్చు.

## జాగ్రత్తలు సంరక్షణ



## యాంటీ–విఇజిఎఫ్ ఇంజెక్షన్ థెరపి

డయాబెటిక్ మాకులర్ ఎడెమాకు ఇది ఆమోదించిన మందు





### ఇది ఎలా పనిచేస్తుంది?

రెటీనా వెనుక కొత్త రక్త నాళాలు ఏర్పడటాన్ని ఇది నిరోధిస్తుంది మరియు రెటీనాను లీకేజి లేకుండా ఉంచుతుంది మరియు ముమ్మందు కంటిచూపు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఔషధం ప్రభావం ఒక నెల లేదా ఎక్కువ కాలం ఉంటుంది, కాబట్టి మీరు పొందే ఇంజెక్షన్‌ల సంఖ్య మీ స్థితిపై మరియు మీ డాక్టరు సలహా ప్రకారం ఉంటుంది.

### ప్రయోజనాలు

విఇజిఎఫ్ ఇంజెక్షన్‌తో చికిత్స ముఖ్యమైన కంటిచూపు గుణాలను (రంగు, కాంతి మరియు తీక్షణత) మరియు జీవన విధానాన్ని ప్రభావితం చేసే చదవడం, టెలివిజన్ చూడటం, కారు నడపడం తదితర అనేక కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.


**డిస్‌క్లెయిమర్:** ఈ మెటీరియల్ సమాచారం కోసం మాత్రమే. డాక్టరు లేదా హెల్త్‌కేర్ ప్రొఫెషనల్ సలహాను ఇది మార్చదు. సమాచారం నిర్దుష్టంగా మరియు కాలానుగుణంగా ఉండేందుకు మేము ప్రతి ప్రయత్నం చేశాము, కానీ ఈ విషయంలో గ్యారంటీ ఇవ్వలేము. మీ కంటి డాక్టరు లేదా హెల్త్‌కేర్ ప్రొఫెషనల్ ఇచ్చే సలహాను పాటించండి.

Telugu 2127071

INTAS

**INTAS PHARMACEUTICALS LIMITED**

Near Sola Bridge, S.G. Highway, Thaltej,
Ahmedabad – 380054, Gujarat, INDIA.
Website : www.intaspharma.com

**RAZUMAB™**
Ranibizumab 0.5 mg Injection